

# మనం

చిత్తూరు | తిరుపతి

శనివారం 7 ఫిబ్రవరి 2026

6 పేజీలు




## "లడ్డూ నెయ్యి కల్తీపై నిజాలు బయటపడుతున్నాయి"

- మొదట కల్తీ లేదన్న వైసీపీ, ఇప్పుడు సిట్ రిపోర్ట్ తర్వాత మాట మార్పు: రవి నాయుడు
- సుప్రీం కోర్టు వరకు వెళ్లి సీబీఐ సిట్ ఏర్పాటుకు కారణమైన వైసీపీ
- సప్లిమెంటరీ రిపోర్ట్ ఫైల్ చేసిన 5 నిమిషాల్లోనే "కల్తీ లేదు" ప్రకటనపై అనుమానాలు
- వందలాది యూట్యూబ్ ఛానళ్ల ద్వారా విషప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- సిట్ రిపోర్టులోనే 80% వాస్తవాలు బయటపడ్డాయని వ్యాఖ్య
- ఎన్డీడీబీ/ఎన్డీబీ రిపోర్టుల ఆధారంగానే సీఎం చంద్రబాబు మాట్లాడారని స్పష్టం
- చంద్రబాబు మాటలను వక్రీకరించి రివర్స్ అటాక్ చేస్తున్న వైసీపీ నేతలు
- తప్పు చేసిన వారు ఎంత పెద్దవారైనా చట్టం ముందు తప్పించుకోలేరని స్పష్టం.




ఈ రోజు శాప్ ఛైర్మన్ రవి నాయుడు గారు తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా మిత్రులతో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవి నాయుడు గారు మాట్లాడుతూ మొదట "అసలు కల్తీనే జరగలేదు" అని ప్రకటించిన వైసీపీ నాయకులు, పోలీసులపై నమ్మకం లేదంటూ సుప్రీం కోర్టు వరకు వెళ్లి, అక్కడ సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయించేలా పరిస్థితి తీసుకువెళ్లారని ఆయన అన్నారు. గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సిట్ ఏర్పడిన తరువాత సమర్పించిన సప్లిమెంటరీ రిపోర్టును కోర్టులో ఫైల్ చేసిన ఐదు నిమిషాల్లోనే "కల్తీ లేదు, అనిమల్ ఫ్యాట్ లేదు" అంటూ వైసీపీ నేతలు ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.వైసీపీకి అనుబంధంగా ఉన్న వందలాది యూట్యూబ్ ఛానళ్ల ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేసి విషప్రచారం చేస్తున్నారని, గత ఐదేళ్లలో దోచుకున్న సొమ్ముతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అయితే సప్లిమెంటరీ రిపోర్టులోని దర్యాప్తు వివరాల్లోనే 80 శాతం వాస్తవాలు బయటపడ్డాయని, మిగిలిన 20 శాతం వాస్తవాలను కూడా బయటపెడతామని స్పష్టం చేశారు.ఎన్డీడీబీ రిపోర్టుల ఆధారంగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారని, ఈ కల్తీ, వినియోగంపై కూడా వివరించారని తెలిపారు. అనంతరం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, బీజేపీ నేతలు మాట్లాడాలని.. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన మాటలపై వైసీపీ నేతలు రివర్స్ అటాక్ చేస్తున్నారని అన్నారు.ఎన్డీబీ రిపోర్ట్‌ను చదివి వినిపిస్తే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని దైవద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని భక్తుల మనోభావాలు దెబ్బతీశారంటూ వైసిపి నేతలు ఆరోపణలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. గతంలో పరకామణి దొంగతనం సెటిల్‌మెంట్ విషయంలో అదే వైసీపీ నేతలు దొరకతనం చేసిన వ్యక్తిని పరమభక్తుడిగా కీర్తించిన విషయాన్ని రవి నాయుడు గుర్తు చేశారు.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న విజయ్ భాస్కర్ రెడ్డి గారు కోర్టులో అప్రూవర్‌గా మారి, తనకు రూ.75 లక్షల లంచం వచ్చిందని, 8 గ్రాముల బంగారు నాణెం తీసుకున్నానని, అందులో రూ.30 లక్షలు తిరిగి విచ్చేస్తున్నానని ఒప్పుకున్నప్పటికీ నిజాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తాను ఒక్కడే భక్తుడినని ఎక్కడా చెప్పలేదని, తాను సామాన్య భక్తుడిగా తిరుపతిలో పుట్టి పెరిగానని మాత్రమే చెప్పారని, అయినప్పటికీ ఆయన మాటలను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. బాంబ్ బ్లాస్ట్ ఘటనలో ప్రాణాలతో బయటపడినది స్వామివారి కృప వల్లేనని చంద్రబాబు నాయుడు గారు స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు.టీటీడీ నిబంధనల ప్రకారం ఇతర మతస్తులు దర్శనానికి వచ్చినప్పుడు ఆచారాలను పాటంచాలి సంతకం చేయాల్సి ఉంటుందని, జగన్మోహన్ రెడ్డి ఆ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు పక్కనే ఉన్న కరుణాకర్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని ప్రశ్నించారు. మొదట కల్తీ జరగలేదని చెప్పిన సుబ్బారెడ్డి గారు, తాజాగా సిట్ రిపోర్ట్ ఆధారంగా కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని తెలిపారు. రిపోర్టులో పామ్ ఆయిల్, ఫిష్ ఆయిల్, వెజిటబుల్ ఆయిల్ కలిసినట్టు స్పష్టంగా ఉందని, అనిమల్ ఫ్యాట్ లేదంటున్నా ఎన్డీబీ రిపోర్ట్ ప్రకారం అనిమల్ ఫ్యాట్ కూడా ఉన్నట్టు వెల్లడైందన్నారు.అధికారులపై నెపం నెట్టడం సరికాదని, అప్పటి టీటీడీ ఛైర్మన్‌గా సుబ్బారెడ్డి గారు, బోర్డు సభ్యులు, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు బాధ్యత వహించాల్సిందేనని అన్నారు.. నిబంధనలను ఎందుకు సడలించారని ప్రశ్నించారు4 లక్షల లీటర్ల పాల సామర్థ్యం ఉన్న డైరీ అర్హతను ఎందుకు తొలగించారు? టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు ఎందుకు తగ్గించారు? అనుభవాన్ని మూడు సంవత్సరాల నుంచి ఒక సంవత్సరానికి ఎందుకు మార్చారు? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.20 కోట్లకు పైగా లడ్డూలు భక్తులకు చేరిన ఈ ఘటన కేవలం అవినీతి కాకుండా, భక్తుల విశ్వాసాలపై దాడి, మహా పాపమని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఒక్క క్షమాపణ కూడా చెప్పకపోవడం బాధాకరమన్నారు. ఈ అంశాన్ని డైవర్ట్ చేయడానికి వ్యక్తిగత దూషణలు, ప్రెస్‌మీట్లు నిర్వహిస్తున్నారని, కానీ ఈ మహా పాపం నుండి ఎవ్వరూ తప్పించుకోలేరన్నారు. మీడియా ప్రతినిధులు కరుణాకర్ రెడ్డి గారు, సుబ్బారెడ్డి గారు, జగన్మోహన్ రెడ్డి గారిని మీడియా సోదరులు ఒకే ప్రశ్న అడగాలని రవి నాయుడు కోరారు—— "తప్పు జరిగిందని ఒప్పుకున్నాక క్షమాపణ ఎందుకు చెప్పలేదు?". ప్రశ్నించాలని ఆయన కోరారు.అలాగే దేశవ్యాప్తంగా పీఠాధిపతులు, మఠాధిపతులు, భక్తులు స్పందించాలని పిలుపునిచ్చారు. ఇది ఒక్క తిరుమల సమస్య కాకుండా, ఇతర ప్రసిద్ధ ఆలయాల పవిత్రతకు సంబంధించిన పెద్ద అంశమన్నారు. స్వామివారి పవిత్రతను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరైనా తప్పు చేసినా చట్టప్రకారం చర్యలు తప్పవని, ఈ వ్యవహారాన్ని చివరి వరకు తీసుకెళ్లి నిజాలను బయటపెడతామని శాప్ ఛైర్మన్ రవి నాయుడు గారు స్పష్టం చేశారు... తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టమని ఆయన తెలిపారు.

## పత్రికలు న్యూస్ ఛానల్ లో నిష్పక్షపాతంగా పనిచేయాలి

- జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- మంత్రి, ప్రభుత్వ విప్ వి.ఎం.థామస్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చేతులు మీదుగా జీ3 న్యూస్, టీవీ సెవెన్ ప్రారంభం.





(చిత్తూరు,ఫిబ్రవరి6,మనం న్యూస్) : పత్రికలు, న్యూస్ చానల్స్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. చిత్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన జీ3 న్యూస్, జీ3 వార పత్రిక, టీవీ సెవెన్ లను జీడీ నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వి.ఎం.థామస్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, పుంగనూరు ఇన్చార్జి చల్లా బాబు రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మేయర్ ఎస్ అముద, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇతర ప్రముఖులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి జీ3 న్యూస్, వారపత్రిక, టివీ సెవెన్ లను, లోగో, స్టూడియో, న్యూస్ రూం లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్చార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత వేగవంతమైన ప్రపంచంలో మీడియా పాత్ర, పరిధి పెరిగిందన్నారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే పత్రికలు, ఛానల్ లకు మనుగడ సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోందన్నారు. చిత్తూరులో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు ఇప్పుడు కనిపిస్తున్నాయని.. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో చిత్తూరు రూపురేఖలు మారుతుందన్నారు.

జీడీ నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వి.ఎం.థామస్ మాట్లాడుతూ... న్యూస్ చానల్స్, వారపత్రికలు పారదర్శకంగా చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసినప్పుడే ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలన్నారు.

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. న్యూస్ ఛానల్ లు, పత్రికలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. స్థానిక ప్రజలను దృష్టిలో పెట్టుకొని, వారి సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పత్రికలు, న్యూస్ ఛానల్ ఏదో ఒక పార్టీకి కొమ్ము కాయకుండా నిష్పక్షపాతంగా ప్రజలకు వాస్తవాలను తెలియజేసేలా ఉన్నప్పుడే ప్రజలు వాటిని విశ్వసిస్తారన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో చాలా ఛానల్ లు, పత్రికలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి బిఆర్ నాయుడు టీవీ5 స్థాపించి వివిధ రాష్ట్రాల్లో విజయవంతంగా నడిపిస్తున్నారని.. అదే స్పూర్తితో జీ3 న్యూస్, ఛానల్ విజయవంతంగా నడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఛానల్ యజమానులు గురజాల జీవన్, గుడివాడ మోహన్, గురజాల సురేష్ లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఛానల్ ప్రారంభోత్సవ సందర్భంగా జిల్లాలోని పలువురు ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఛానల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు

## భక్తుల సేవే మహద్భాగ్యం

- టీటీడీ నూతన ఈవో ముద్దాడ రవిచంద్ర





తిరుమల,ఫిబ్రవరి 6,మనం న్యూస్:శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే మహద్భాగ్యం కలగడం చాలా ఆనందంగా ఉందని టీటీడీ నూతన ఈవో ముద్దాడ రవిచంద్ర తెలియజేశారు.తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన శుక్రవారం ఉదయం టీటీడీ ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు .తరువాత టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.అంతకు ముందుగా ఆయన క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయం వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా నూతన ఈవోకు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ బోర్డు, భక్తుల సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో భక్తులకు చక్కని సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అటు తరువాత ఆయన తిరుమలలోని అన్నమయ్య భవన్ లో,తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహించారు.



## శిక్షణ తరగతులకు హాజరైన శ్రీకాళహస్తి టీడీపీ నేతలు

శ్రీకాళహస్తి, పిబ్రవరి 06,మనం న్యూస్. విజయవాడ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్రాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అధ్యక్షతన నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ వర్కింగ్ షాప్ శిక్షణ తరగతులకు శ్రీకాళహస్తి టీడీపీ నేతలు హాజరైయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ జి నరసింహ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ మిన్నల రవి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ విభాగ కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ కార నిర్వాహ కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి తొట్టంబేడు మండల సింగల్ బెడ్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజు, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మణి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అధ్యక్షులు కోట చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ యువత నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిస్కారం కోసమే ప్రజా ధర్భార్

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి, పిబ్రవరి 06,మనం న్యూస్. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజల సమస్యల పరిస్కారం కోసమే ప్రజా ధర్భార్ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోశుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు.



## అబద్దాల కరుణాకర్ రెడ్డికి తిరుపతిలో ఉండే అర్హ్వత లేదు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, ఫిబ్రవరి 6,మనం న్యూస్:ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బిజేపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు కల్తీ నెయ్యి పై నిజాలు ప్రజలకు తెలపడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు భయం పట్టుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. ఎన్డీఏ కూటమి కల్తీ నెయ్యిపై నిజాలు చెబుతుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. శుక్రవారం సాయంత్రం తన కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు ఉపయోగించే నెయ్యి కల్తీ జరిగిన మాట నిజమని మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒప్పుకున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శ్రీవేకంటేశ్వర స్వామే వైవి సుబ్బారెడ్డి చేత నిజం చెప్పించారని ఆయన తెలిపారు. కరుణాకర్ రెడ్డి మాత్రం అబద్దాలను ఇంకా ప్రచారం చేస్తున్నాడని ఆయన చెప్పారు. దేవుడు రాయి అన్న కరుణాకర్ రెడ్డి రెండుసార్లు టిటిడి ఛైర్మన్ గా చేసినా హిందువుల మనోభావాలు దెబ్బతీశాడని ఆయన ఆరోపించారు. శ్రీవారు మంచి బుద్ది కరుణాకర్ రెడ్డికి కలిగించి నిజం త్వరలోనే చెప్పిస్తారన్న నమ్మకం తమకు ఉందని ఆయన తెలిపారు. తన కొడుకు హిందూ ధర్మం ప్రకారం, తన కుమార్తెకు క్రిస్టియన్ పద్దతిలో పెళ్ళి చేసిన కరుణాకర్ రెడ్డికి హిందువుల మనోభావాలు పట్టవని ఆయన అన్నారు. అబద్దాల కరుణాకర్ రెడ్డికి పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ఉండే అర్హత లేదని ఆయన చెప్పారు. రాజకీయాల నుంచి కరుణాకర్ గౌరవంగా తప్పుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ను కాని చంద్రబాబు నాయుడులపై కరుణకార్ రెడ్డి ఇకపై అవాకులు చవాకులు పేలితే జనశ్రేణులు తగిన బుద్ది చెబుతాయని ఆయన హెచ్చరించారు. కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగింది కల్తీ నెయ్యి కాదని నకిలీ నెయ్యి అని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ విమర్శించారు. వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, మచిలీపట్నం పెంపుడు కుక్కల బాగోతాలు త్వరలోనే భయట పడుతాయని ఆయన చెప్పారు. భగవంతుడంటే భక్తి లేని వారికి పాతకాలు చేయడం పెద్ద లెక్క కాదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి బ్యాచ్ కు భగవంతుని శిక్షతోపాటు చట్టపరమైన శిక్ష తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సికె రేవతి, డాక్టర్ వనజ, సుభాషిణి, రాజా రెడ్డి, ఆదం సుధాకర్ రెడ్డి, దూది శివ, తిరుత్తణి వేణుగోపాల్ , ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచ్చారి, పోటుకూరు ఆనంద్, కొండా రాజమోహన్, రమేష్ నాయుడు, హెచ్ డి ఎస్ సభ్యులు మునస్వామి, దిలీప్, లచ్చి, భారత్, శిరీష, రాధ తదితరులు పాల్గొన్నారు...


ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి 2

# ఎమ్మెల్యేను కలిసిన మెకానిక్ అసోసియేషన్ బృందం

- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు
- తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్



తిరుపతి ఫిబ్రవరి 6 మనం న్యూస్ : స్థానిక ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా తన నివాసం ముందు కలిసిన తిరుపతి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ కు కార్యాలయం కొరకు సలము కావాలని కోరగా అందుకు తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు సానుకూలంగా స్పందించి మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల ముని రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులను మెకానిక్ అసోసియేషన్ బృందం దుశాలి వాళ్ళ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెకానిక్ వృత్తి జీవనాధారంగా నిరంతరం శ్రమిస్తున్న మెకానిక్ కార్మికుల సంక్షేమం కోసం వారు అసోసియేషన్ కార్యకలాపాలకు అవసరమైన కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటానని తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఫారెస్ట్ దెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి. అసోసియేషన్ నేతలు శుక్రవారం ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులను ఆయన నివాసంలో కలిసి అసోసియేషన్ కమిటీ హాల్ కు స్థలం కేటాయించి ఆదుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో మెకానిక్ వృత్తితో జీవన సాగిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం 1993లో అసోసియేషన్ స్థాపించి కేవలం 30 మంది సభ్యులతో ప్రారంభమైన అసోసియేషన్ ప్రస్తుతం 260 మంది సద్యులతో అనేక కార్యక్రమాలు చేపడుతూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు ప్రస్తుతం అసోసియేషన్ లో తిరుచానూరు చంద్రగిరి భాకరాపేట మంగళం కరకం బాడికి సంబంధించిన మెకానిక్ కార్మికులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. మెకానిక్ కార్మికుల సంక్షేమం కోసం నెల వారి సమావేశాలు తోపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహణకు ప్రైవేటు భవనాల లో కార్యక్రమాలు నిర్వహినకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు అంతేకాక ప్రస్తుతం ఆధునిక సమాజంలో ఆవిష్కరించబడు తున్న సరికొత్త టెక్నాలజీ టూవీలర్స్ నేపథ్యంలో అందుకు అనుగుణంగా మెకానిక్ లను తర్ఫీది చేసేందుకు వారికి చిచనా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుంద న్నారు. తమ అసోసియేషన్ కార్యక్రమం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తమ వినతిపట్ల స్పందించి తమ అవశేషులకు భవనానికి ప్రత్యేకంగా స్థలం కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మీరు వినతి పట్ల స్పందించిన ఎమ్మెల్యే ఆర్య శ్రీనివాసులు మెకానిక్ అసోసియేషన్ సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా తన కేటాయించే విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు. దృష్టికి తీసుకెళ్లి తద్వారా సమస్త పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుటీ జలంధర్. ప్రధాన కార్యదర్శి పి లక్ష్మణరావు. కార్యదర్శి గురునాథ్ ఆచారి.ఉపాధ్యక్షుడు వి ప్రభు. కోశాధికారి గౌస్ బాషా. సహాయ కార్యదర్శి పి తేజ రెడ్డి. కమిటీ ఇంచార్జ్ ఎం కేశవ. ఎలక్ట్రిక్ విభాగం ఇంచార్జ్ విక్కీ. మణికంఠ. కుపేంద్ర. నాగరాజు. తరుణ్. పాపయ్య. ఇంద్ర మెకానిక్ బృందం పాల్గొన్నారు .

# ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థుల్లో అవగాహన పెంచండి



(చిత్తూరు,ఫిబ్రవరి6,మనం న్యూస్): ఘన వ్యర్థాల నిర్వహణపై పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సౌజన్యంతో ఐటీసీ & ఏజీఎస్ వావ్ సంస్థల ఆధ్వర్యంలో నగరపాలక పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే ప్రత్యక్ష కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థి చేత ఘన వ్యర్థాలను రోజు వారీగా సేకరించి పాఠశాలలో వాటిని సేకరించాలన్నారు. రోజువారి కార్యక్రమాలపై "హ్యాబిట్ కార్డు"లో పిల్లల తల్లిదండ్రుల చేత నమోదు చేయించాలన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఐటీసీ ఏజీఎస్ ద్వారా నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు.కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో రోజువారి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెరుగుతుందన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛత అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా గృహాలతో, పాటు పరిసరాలు పరిశుభ్రంగా మారుతుందన్నారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ, హ్యాబిట్ కార్డ్ నమోదు, విద్యార్థుల రోజువారి కార్యక్రమాలపై ఐటిసి, సీజీసీ నంబర్ సెక్రెటరీ గోపాలకృష్ణమూర్తి అవగాహన కల్పించారు. హ్యాబిట్ కార్డు, పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈవో సెల్వరాజ్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## దేవిరెడ్డిగారిపల్లి అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనలలో

# పాల్గొన్న మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్






మదనపల్లి, ఫిబ్రవరి 6,మనం న్యూస్: శుక్రవారం పవిత్రతకు, ముస్లింల మత ప్రార్థనలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన వుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. పండుగ రోజు ఏ విధంగా ప్రార్థనలకు హాజరవుతారో అదేవిధంగా శుక్రవారం మత ప్రార్థనలు చేయడం ప్రతి ముస్లిం విధానమని మదనపల్లె మండలం కొండమర్రిపల్లి దేవిరెడ్డిగారిపల్లి అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా మదనపల్లె వైయాస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు మదనపల్లె నియోజకవర్గం మదనపల్లె మండలం కొండమర్రిపల్లి దేవిరెడ్డిగారిపల్లి అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనలకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పవిత్ర శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్థానిక వైసిపి నాయకులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు సయ్యద్ బాషా, సయ్యద్ హమీద్, నూర్ అహమ్మద్, ఖాదర్ అలీ, అయూబ్, రఫీ, మస్తాన్, అనీస్, ఆరీఫ్, జాకీర్ నవాజ్, నూర్ మొహిద్దీన్, ఫక్రుద్దీన్, యూనస్, ఖాదర్ బాషా, జైనుద్దీన్, సత్తార్ బేగ్, నసీర్, ఖిజార్ ఖాన్, ఫయాజ్, యాసీన్, జబివుల్లా, ఇలియాస్, షానవాజ్, హబీబ్ పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి

- డిఆర్ఓ కే మోహన్ కుమార్



చిత్తూరు, ఫిబ్రవరి 6,మనం న్యూస్): ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి అనిడిఆర్ఓ కే మోహన్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక కలెక్టర్ లోని ప్రత్యేక సమావేశం మందిరంలో పలు రెవిన్యూ అంశాలపై వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాటిల్, డిప్యూటీ డైరెక్టర్ జయరాజు, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు, నగరి ఆర్డీవో అనుపమ, పలమనేర్ ఆర్ డి ఓ భవాని, తదితరులు ఎమ్మార్వోలు, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు స్వత్వర పరిష్కారం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్నదని తెలిపారు, అలాగే రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇటీవల రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసిందని తెలిపారు.రీసర్వే టైమ్ లైన్లు, రీసర్వేకు సంబంధించిన సర్క్యులర్లు, పట్టాదారు పాస్ బుక్కుల పంపిణీ వంటి కీలక అంశాలపై సమీక్షించారుఅలాగే ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ (PMU) ఏర్పాటు, వెబ్ ల్యాండ్ అడంగల్ పై CCLA సవరించిన సూచనలు, వెబ్ ల్యాండ్ 2.0 లో టెక్స్చువల్ మరియు స్పేషియల్ డేటా సవరణలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.1908 నాటి రిజిస్ట్రేషన్ చట్టం కింద ఆంధ్రప్రదేశ్ నిబంధనలకు ఈ క్రింది సవరణల అనుగుణం గా మ్యూటేషన్లపై సూచనలు చేశారు, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ, ప్రజా పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను నాణ్యతతో కూడిన పరిష్కారాలను ప్రజలకు అందించాలని ప్రజలతో స్నేహ పూర్వకం గా మెలగాలని సూచించారు. ప్రతి అర్జీని నిర్మిత గడువు లోపల ప్రజలకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది అందరూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్య మైన మరియు పారదర్శకమైన సేవలందించాలని సూచించారు. సిసిఎల్ ఆదేశాల మేరకు డెల్గేషన్ ఆఫ్ పవర్స్ జాయింట్ కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను ఆర్డీవోలకు, ఆర్డీవోల దగ్గర ఉన్న అధికారాలను ఎమ్మార్వోలకు బదిలాయించాలని ఈ వర్క్ షాప్ లో చర్చించడం జరిగిందని తెలిపారు, వివిధ సమస్యలు పై వచ్చిన దరఖాస్తు దారునికి సంతృప్తి స్థాయిని పెంచాలని కోరారు. నోషనల్ ఖాతాలు, రెగ్యులర్ ఖాతాలు, చేయాలని తెలిపారు. జీరో ఖాతాలో ఉండకూడదని తెలిపారు. డూప్లికేట్ సర్వే నెంబర్లు తొలగించాలి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 5 వ తేదీన రెండు గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, డిప్యూటీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## అంతరాలయ దర్శనంభక్తులకు ఉచితంగా ఇచ్చినఅభిషేకం లడ్డూలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్.

పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 6 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి అంతరాలయ దర్శనం చేసుకున్న భక్తులకు శుక్రవారం ఉచిత అభిషేక లడ్డూలను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పంపిణీ చేశారు ఆయనతోపాటు ఆలయ ఈవో పెంచల కిషోర్ ఏ ఈ ఓ రవీంద్రబాబుపాల్గొని అభిషేక లడ్డూలను పంపిణీ చేయడం జరిగింది స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం నందు శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి 11:00 గంటల వరకు జరుగు అంతరాలయం దర్శన సేవ చేసుకును భక్తులకు ఉచితంగా ఇచ్చు 75 రూపాయల చిన్న అభిషేకం లడ్డులను పూతలపట్టు శాసనసభ్యులు మురళి మోహన్ పంపిణీ చేశారు

## వినాయక స్వామిని దర్శించుకున్న హస్తకళఅభివృద్ధికార్పొరేషన్ చైర్మన్



పూతలపట్టు కానిపాకం ఫిబ్రవరి 6 మనం న్యూస్: శ్రీ స్వయంభువరసిద్ధి వినాయక స్వామి నీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ శుక్ర వా రం వినాయక స్వామిని దర్శించుకున్నారువీరికి స్వాగతం పలికిన దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు త్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నిజాయితీ చాటుకున్న చిన్న పాపమ్మ

- భక్తుడు పోగొట్టుకున్న 15 గ్రాముల బంగారు బ్రాస్లెట్ ను ఈవో కు అప్పగించిన స్వీపర్



పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 6 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనం కోసం శుక్రవారం వచ్చిన భక్తులు తన చేతికి ఉన్న బంగారు బ్రాస్లెట్ ను పోగొట్టుకున్నారు శుక్రవారంఉదయం ఒక భక్తుడు దేవరాజులు రెడ్డి యాదమరి మండలం, వేపనపల్లి గ్రామంలో చెందిన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ స్వామి వారి దర్శినార్థమై కాణిపాకం విచ్చేశారు, ఆలయము దగ్గర టెంకాయలు కొట్టు ప్రదేశంలో తన చేతిలోని సుమారు 15 గ్రాముల బ్రాంచ్ లైట్ పోగొట్టుకున్నాడు, బ్రాచ్లెట్ చీపర్ గా పనిచేయు చిన్న పాపమ్మకు దొరికింది, విషయాన్ని ఎట్ హోం గార్డ్ వినాయక కు తెలియపరచడంతో ఆయనతోపాటు చిన్న పాపమ్ దేవస్థానం ఈ .వో శ్రీ పెంచల కిషోర్ గారికి తెలియజేసి పోగొట్టుకున్న భక్తులకి ఈ.వో గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. నిజాయితీ చాటుకున్న చీపురిని చిన్న పాపమ్మ హోంగార్డ్ వినాయకను ఆలయ పరువును కాపాడినందుకు వారిని ప్రత్యేకంగా ఈవో పెంచల కిషోర్ అభినందించారు

## చిత్తూరు జిల్లా ఎస్పీని కలిసినఅనిమల్ హెల్పర్ సొసైటీ సీప డబ్ల్యూ ఎస్ ప్రతినిధి.



బంగారుపాలెం ఫిబ్రవరి 6 మనం న్యూస్: చిత్తూరు అనిమల్ వెల్ఫేర్ సొసైటీ ( సి ఏ డబ్ల్యూ ఎస్.) ప్రతినిధులు, అధ్యక్షురాలు శ్రీమతి పి. మాలతి. సంయుక్త కార్యదర్శి శ్రీ పి. మంజునాథ రెడ్డి, శుక్రవారం చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ దుడి గారు, ఐపీఎస్ ను వ్యక్తిగతంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో చోటుచేసుకుంటున్న వివిధ ఘటనలు – కుక్కలపై విష ప్రయోగం. కుక్కలు, ఆవులపై దాడి, వివిధ ప్రాంతాల్లో ఉన్న డాగ్ ఫీడర్స్ పై జరుగుతున్న దాడులు గురించి వివరించారు. ఇటువంటి ఘటనలను నివారించేందుకు సమయోచిత చర్యలు అవసరం అనే అంశంపై చర్చించారు. దీనిపై ఎస్పి. విచారించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అర్ధగిరి చైర్మన్ రఘుపతి ప్రమాణ స్వీకారం

- 11 మంది డైరెక్టర్ తో కలిసి ప్రమాణ స్వీకారం




తవనం పల్లి బంగారు పాల్యం ఫిబ్రవరి 6 మనం న్యూస్. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో. పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ సలహాలతో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి అండతో. కూటమి ప్రభుత్వం తరఫున శుక్రవారం చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం శ్రీ శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి చార్మినాగా అరగొండ పంచాయతీ చెందిన పై మొగం. ఏ. రఘుపతి. వీరితో పాటు 11 మంది డైరెక్టుగా అర్ధగిరి ఆలయంలో ప్రమాణ స్వీకరణ నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు కలిగిరి మురళీమోహన్. ఆగరయ్యారు. వీరితోపాటు కూటమి సభ్యులు ఐరాల. తవణంపల్లి. పూతలపట్టు. జిల్లాలోని నాయకులు. కూడా మీ ప్రభుత్వం అభిమానులు భారీగా తరలివచ్చారు. అనంతరం అరగొండ హై స్కూల్ నుండి అర్ధగిరి వరకు వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల అభిషేక నిలిచారు. అక్కనుండి మేళ తాళాలతో భాను సంచులు చేసుకుంటూ. అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయం చేరుకొని సమావేశం నిర్ణయించారు. ఈ సమావేశంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ అర్ధగిరి కి ప్రభుత్వం నుండి 20 లక్షలు నిధులు తెచ్చిస్తామని అన్నారు. అలాగే అర్ధగిరి పరిశుద్ధ ప్రాంతాలు ప్రాంతాలను సమావేశంలో తెలియజేశారు. కోటమీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలలో ఇది ఒక భాగమని అన్నారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లి. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఎండోమెంట్కు రావలసిన నిధులను కచ్చితంగా తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చైర్మన్ తో పాటు 11 డైరెక్టర్లు ఎన్నుకొని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో ప్రధాని మోడీపై నిప్పులు జరిగిన షర్మిల

(గంగాధర నెల్లూరు,ఫిబ్రవరి6,మనం న్యూస్): గాంధీని చంపింది గాడ్సే అయితే గాంధీ ఆశయాలను చంపింది ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ కి గుర్తురాని రాయలసీమలో ప్రాజెక్టులు ఇప్పుడు గుర్తొచ్చినట్టుంది ఈ రాష్ట్రంలో అధికార మరియు ప్రతిపక్ష పార్టీలు బిజెపికి వంతెన పడుతుంది ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన జగన్ బిజెపికి దత్త పుత్రుడు గా మారాడు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

## గుడిపల్లి పృథ్వి రెడ్డి కి ఘన సన్మానం

- బి.జె.వై.ఎం, బృందం



తిరుపతి ఫిబ్రవరి 6 మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఉపాధ్యక్షులు గుడిపల్లి పృథ్వి రెడ్డి ని దుశాల వాళ్ళు కప్పి టూమాలవేసి పుష్ప కిరీటాన్ని పెట్టి యువ మోర్చా నాయకులు స్థానిక యువకులు ఘనంగా సన్మానించారు . భారతీయ జనతా పార్టీ యువజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమింపబడిన గుడిపల్లి పృథ్వీ రెడ్డి ని నూతనంగా నీ మింపబడిన సందర్భంగా శుక్రవారం ఆయనను మర్యాదపూర్వ కలిసి సన్మానం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బు యాదవ్ , దీపక్ యాదవ్ , ఈశ్వర్ యాదవ్ , హరి యాదవ్ , చైతన్య యాదవ్ , కార్పొరేటర్ నరేంద్ర , బి.జె.వై.ఎం, బృందం తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి,... ఉత్తమ ఫలితాలను సాధించండి : హెచ్ఎం సునీత


- ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ



రామచంద్రపురం : విద్యార్థులు కష్టపడి చదివి.... ఇష్టంగా పరీక్షలు పరీక్షల వ్రాసి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ప్రధానోపాధ్యాయు రాలు కే సునీత కోరారు. శుక్రవారం కమ్మ కండ్రిగలోని చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత, ప్లస్ పాఠశాలలో సరస్వతి దేవి పూజ నిర్వహించి, పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చన్నారు. పదో తరగతి పరీక్షల కోసం విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, పరీక్షలు వ్రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణతను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. స్థానిక సర్పంచ్ కే వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ విద్యతోనే విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ అబూబిన్, దాతలు కాకర్ల దేవరాజుల నాయుడు, హనుమంతు నాయుడు, ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్ ఐ.వెంకటరామయ్య, బ్రహ్మం, కృష్ణార్జున రెడ్డి, దిలీప్ కుమార్, కోటేశ్వర బాబు, శ్రీరాములు విశ్వనాథం, శాంతి, హిమబిందు, భార్గవి, లీలారాణి, మునిరాజ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించడానికి విద్యాంజలి 2.0

- ఏ ఎల్ ఎస్ ఓ మీనాక్షి.
- విద్యాంజలి 2.0 పై హెచ్ఎం లకు అవగాహన సదస్సు.



రామచంద్రపురం: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ విద్యాంజలి కార్యక్రమం ప్రవేశ పెట్టిందని ఏ ఎల్ ఎస్ ఓ మీనాక్షి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశపు మందిరంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పనిసరిగా విద్యాంజలి పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. విద్యాంజలి వెబ్ సైట్ లో పాఠశాలలకు అవసరమైన వందకు పైగా సేవలను ప్రధానోపాధ్యాయులు నమోదు చేస్తే, దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి వీలుంటుంది అన్నారు. విద్యాంజలి ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సేవలు అందించే స్వచ్ఛంద సంస్థలకు కేంద్ర మంత్రిత్వ శాఖ నుంచి మంచి గుర్తింపు కూడా లభిస్తుంది అన్నారు. పాఠశాలల అభివృద్ధికి భాగస్వాములైన దాతల సేవలను విద్యాంజలి వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో వసతుల కల్పనకు దాతలు, స్వచ్ఛందే సంస్థలు, విద్యావంతులు భాగస్వాములయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థులలో విజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి శిక్షణలు, విద్య బోధన, ప్రదర్శనల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్ మిషన్ యువజన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా టిడిపి పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి

వెదురు కుప్పం. మనం న్యూస్ ఫిబ్రవరి 6 :వెదురు కుప్పం మండల కేంద్రంలోఎంపీడీఓ ఆఫీస్ వద్ద ఎంపీడీఓ పురుషోత్తం, మండల టీడీపీ అధ్యక్షుడు మోహన్ మురళి,తో కలిసి మండలంలోని వివిధ గ్రామ పంచాయితీ లకు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మంజూరు అయిన 19 ట్రై సైకిల్స్, 114 చెత్త బుట్టలను సంబంధిత పంచాయితీ అభివృద్ధి అధికారులకి పంపినీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మాధవి, గంటావారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్, విక్రమ్ రెడ్డి,స్థానిక నాయకులు మునిచంద్రారెడ్డి, పాముల శేషాద్రికుమార్, వరప్రసాద్, అనిల్, మండలం లోని పంచాయతీ అభివృద్ధి అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు లో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చి పై పద్మావతి దేవి విహారం



తిరుచానూరు, ఫిబ్రవరి 06 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారి ఉద్యానవనంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషా లంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు తిరుచ్చి పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ సురేష్, అర్చకులు బాబు స్వామి, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ ఫౌండేషన్ చే విద్యార్థులకు ప్రాథమిక చికిత్సలపై ప్రత్యేక శిక్షణ

- సీపీఆర్ పై ప్రత్యక్ష కృత్యాలతో అవగాహన



శ్రీసిటీ, ఫిబ్రవరి 06, మనం న్యూస్ :శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఎయిమ్స్ వైద్య సిబ్బంది సహకారంతో ప్రాథమిక చికిత్సలపై (బేసిక్ లైఫ్ సపోర్ట్ ) రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శ్రీసిటీ పరిధిలోని హైస్కూళ్లలో నిర్వహించారు. ఇందులో ప్రాణరక్షణకు సంబంధించిన కీలక అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఇరుగుళం జడ్పీ హైస్కూల్, చిన్మయా విద్యాలయ లో ఈ కార్యక్రమం నిర్వహించగా, శనివారం అకార్డ్ స్కూల్, శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లలో జరుగనుంది. మంగళగిరి ఎయిమ్స్ కు చెందిన సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఎస్.ధనీష్ కృష్ణన్ నేతృత్వంలో వైద్య నిపుణులు శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణలో గుండె నొప్పి బాధితులను రక్షించేందుకు చేసే ప్రాథమిక చికిత్స సీపీఆర్ ముక్కు రక్తస్రావం, ఫిట్స్, ఊపిరి ఆడకపోవడం (చోకింగ్), పక్షవాతం, పాము కాటు, కుక్క కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను ప్రత్యక్షంగా వివరించారు.శుక్రవారం ఉదయం ఇరుగుళం స్కూల్ ఆవరణలో మాదనపాలెం, ఇరుగుళం జడ్పీ హైస్కూల్స్‌కు చెందిన 250 మంది శిక్షణకు హాజరుకాగా, 100 మందికి పైగా విద్యార్థులు ప్రత్యక్ష శిక్షణలో పాల్గొన్నారు. మధ్యాహ్నం చిన్మయ విద్యాలయానికి చెందిన 150 మందికి పైగా విద్యార్థులు శిక్షణ పొందారు. ఎయిమ్స్ బృందాన్ని అభినందించిన శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతతో పాటు అత్యవసర పరిస్థితులపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

## ఆర్థోలో అత్యాధునిక వైద్యం

- హోప్స్ వైద్యశాల డాక్టర్ హరీష్ రెడ్డి



(చిత్తూరు, ఫిబ్రవరి 6 ,మనం న్యూస్) : ఆర్థో వైద్య విధానంలో అత్యాధునిక నైపుణ్యంతో కూడిన చికిత్సను తమ హోప్స్ వైద్యశాలలో అందించడం జరుగుతుందని ప్రముఖ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ హరీష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని కొంగారెడ్డిపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హరీష్ ఆర్థో పెయిన్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ( హోప్స్ హాస్పిటల్ ) ను చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో అనేక మానసిక ఒత్తిళ్లు, జీవన శైలి కారణంగా అనేక మంది 40 సంవత్సరాల వయస్సులోనే మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. గతంలో మోకాళ్ళ ఆపరేషన్, మోకాటి చిప్ప మార్పిడి చికిత్స పొందిన పేషెంట్లు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు విశ్రాంతి తీసుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అమెరికా నుంచి తీసుకుని వచ్చిన అత్యాధునిక యంత్రాల ద్వారా చేసే చికిత్సతో మోకాళ్ళ ఆపరేషన్ చేసుకున్న రెండు గంటలలోనే బాధితులు నడుచుకుంటూ ఇంటికి వెళ్లిపోవచ్చని తెలిపారు. మోకాటి చిప్ప, కీళ్లు మార్పిడి చేసిన పేషెంట్లు సైతం మరుసటి రోజే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసుకుని వెళ్ళిపోవచ్చన్నారు. ఈ చికిత్స ద్వారా ఎటువంటి దుష్పరిణామాలు ( సైడ్ ఎఫెక్ట్స్ ) ఉండవని వెల్లడించారు. ఈ సౌకర్యాలను చిత్తూరు నగరం పరిసర ప్రాంతాల బాధితులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ హరీష్ రెడ్డి కోరారు. సగ ఈ కార్యక్రమంలో హోప్స్ వైద్యశాల మేనేజింగ్ పార్ట్నర్ హేమంత్, డాక్టర్ హరీష్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనాలు

- భవన నిర్మాణ కార్మికులు

తిరుపతి ప్రెస్ క్లబ్ ఫిబ్రవరి 6 మనం న్యూస్ : కార్మికుల పట్ల ప్రభుత్వం అధికారులు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం బోర్డును పునరుద్ధరిస్తూ కార్మికుల సంక్షేమం కోసం సహకరించిన అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాం ఆ సంఘం అధ్యక్షులు ఎన్ శ్రీరాములు కార్యదర్శి కత్తి రవి లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సమక్షంలో నిన్న కార్మిక శాఖ మంత్రి మరియు వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఇతర లేబర్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారుల సమీక్ష సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తూ ప్రసూతి సౌకర్యం కోసం 20వేల రూపాయలు,పెళ్లి కానుకగా 40 వేల రూపాయలు, సహజ మరణం చెందిన కార్మికుడికి 60వేలు, అంత్యక్రియలకు 20,వేలు చొప్పున అమలు చేయాలని నిర్ణయం చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ భవన్ నిర్మాణ కార్మిక సంఘం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,కార్మిక శాఖమంత్రి,వెల్ఫేర్ బోర్డు చైర్మన్,రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. గతంలో బోర్డు ద్వారా ఇటువంటి ఆర్థిక సహాయం కోసం ఎటువంటి ఆలోచన చేయకపోవడం కార్మికులు మనస్థాపం చెందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రమాదాలకు గురై అంగవైకల్యం పొందిన,లేక మరణించిన కార్మికులకు 10 లక్షలు ఇచ్చి బోర్డు ద్వారా ఆదుకోవాలని,అనారోగ్యానికి గురైన కార్మికులకు హాస్పిటల్ ఖర్చులు, తక్షణ సహాయమందించే చర్యలు చేపట్టాలని, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏ ఐ టి యు సి విజ్ఞప్తి చేస్తున్నదని చెప్పారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి పెన్షన్ సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 17వల్ల దారి మళ్ళిన డబ్బును సంక్షేమ బోర్డుకు జమ చేయాలన్నారు. 2018 నుండి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ రిలీజ్ చేసి కార్మికులను ఆదుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు 2సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, పనిముట్లు లేబర్ ఆఫీసులో తుప్పు పట్టిపోతున్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అందజేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, శ్రీరాములు, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ డి రవి, చంద్రబాబు, కత్తి రవి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న వైసిపి

- జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి



తిరుపతి ప్రెస్ క్లబ్ ఫిబ్రవరి 6 మనం న్యూస్ : టిటిడి ప్రతిష్ఠతను దిగజారుస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న వైసిపి పార్టీ భగవంతుడు తగిన గుణపాఠం చెబుతారని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గత కొద్ది కాలంగా తిరుమల ప్రసాదం కల్తీ జరిగిందని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిసి, తిరుమల కు నడుచుకొని వచ్చి గత పాలకులు తప్పు చేశారని,క్షమించమని దీక్ష చేయడం జరిగింది అని గతంలో 219 హిందూ దేవాలయ పైన దాడి, రథం కాల్చివేత, రాముని విగ్రహం తల నరికిన, దొంగిలిస్తే ఎవరో ఆకతాయిలు చేసిన పనిగా గత ప్రభుత్వ పాలకులు చెప్పడం ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఆలయాల పైన దాడి చేసిన వారికి లడ్డు కల్తీ, నెయ్యి కల్తీ విషయం వాళ్ళకి పెద్దదేమి కాదన్నారు. ఏడుకొండలని రెండు కొండలని ఎగతాళి చేసిన వారు వైసీపీ వాళ్లు అన్నారు. భారతదేశంలో ఉండే హిందువుల మనోభావాలను, దేవాలయాల పవిత్రతను దెబ్బతీస్తూ, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, తిరిగి ప్రశ్నించిన వారి పైన దాడులు చేయడం మీ వైసిపి పార్టీకే చెందిందన్నారు. మీ పాలనలో జరిగిన ఇష్యుల పైన మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తిరుమల నెయ్యి కల్తీ ఇష్యూ పైన భారత దేశంలోని భక్తులు భయపడతా ఉంటే,గత పాలకులైనటువంటి వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి కి కొద్దిగా కూడా తప్పు చేశాము అనే పశ్చాతాపన లేదన్నారు. తప్పు చేసినా ఎంతటి వారైనా న్యాయవ్యవస్థలో తప్పించుకోగలిగితే, వెంకటేశ్వర స్వామి నుండి తప్పించుకోలేరన్నారు. హిందువులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, అందరూ దీనిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని కోరారు. తప్పు చేశారనే ప్రజలు మీకు 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చోబెట్టారని,ఇంకా అన్నా మారి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. నెయ్యి విషయంలో నిజాలు నీకు తేలే వరకు జనసేన కార్యకర్తలు పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ సమావేశంలో బాబ్జి, సుమన్ బాబు,మునుస్వామి,రాజేష్ ఆచారి, వేణు, ఆముదాల వెంకటేష్,ఆది,సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు ఆట కొత్త సీజన్ ఫిబ్రవరి 7న ప్రారంభం

- ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు.. టీవీ కంటే 48 గంటల ముందుగానే ప్రతి గురు, శుక్రవారాల్లో జీ5లో!




తిరుపతి, 06 ఫిబ్రవరి తెలుగుప్రేక్షకులకు ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలని అందిస్తూ వినోదం పంచుతున్న జీతెలుగు ప్రతిభావంతులను వెలుగులోకి తీసుకురావడం లోనూ ముందుంటుంది. తెలుగు టెలివిజన్చరిత్రలో అత్యంత ఆదరణ పొందిన డాన్స్ రియాలిటీ షో జీ తెలుగు 'ఆట'. ఈకార్యక్రమంతో ఎందరో ప్రతిభావంతులైన డాన్సర్లను వెలుగులోకి తీసుకొచ్చిన జీ తెలుగుఆట సరికొత్త సీజన్తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బుల్లితెర పాపులర్డాన్స్ షో 'ఆట' సరికొత్త సీజన్ ఫిబ్రవరి 7న ప్రారంభం, ప్రతి శని, ఆదివారాల్లోరాత్రి 9గంటలకు, మీజీ తెలుగులో.. ఫిబ్రవరి 5 నుంచి ప్రతి గురు, శుక్రవారాల్లోకొత్త ఎపిసోడ్స్ టీవీ కంటే 48 గంటల ముందే మన జీ5లో!ఎందరోప్రతిభావంతులను వెండితెరకు పరిచయం చేసిన ఆట సరికొత్త సీజన్కి ఎనర్జిటిక్ యాంకర్సుధీర్ వాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆట టైటిల్ కోసం నలుగురు మెంటర్స్ కావ్య, విష్ణుప్రియ, వంశీ, సమీరాభరద్వాజ్ మార్గదర్శకత్వంలో 16మంది ప్రతిభావంతులు పోటీపడనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి రాధికాశరత్కుమార్, కొరియోగ్రాఫర్జానీ మాస్టర్, మెగాడాటర్ నిహారికా కొణిదెల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. ఆటసరికొత్త సీజన్ ప్రారంభ ఎపిసోడ్లో అద్భుతమైన ప్రదర్శనలతో కంటెస్టెంట్స్పోటీపడనున్నారు. ఇటీవల బ్లాక్బస్టర్ హిట్ సాంగ్స్ 'సూసేకి అగ్గిపుల్ల', 'చుట్టమల్లే', 'గిర గిర గిర'వంటి పాటలకు అద్భుతమైన కొరియోగ్రఫీతో కంటెస్టెంట్లు, మెంటర్లు డాన్స్ చేసి అలరించనున్నారు. అంతేకాదు, యాంకర్సుధీర్ ప్రస్థానంపై కంటెస్టెంట్ అక్షత ప్రదర్శన అందరినీ ఆకట్టుకోనుంది.కొరియోగ్రాఫర్గా రాణిస్తున్న రాప్టర్ యువరాజ్ కంటెస్టెంట్గా ఆట టైటిల్ పోరులోదిగనున్నారు. అద్భుతమైన ప్రదర్శనలు,భావోద్వేగ క్షణాలతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగనున్న ఈ కార్యక్రమం ప్రేక్షకులనుఅలరించేందుకు జీ తెలుగు వేదికగా ప్రసారం కానుంది.

# నేడు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం





పీలేరు ఫిబ్రవరి 6 మనం న్యూస్: నేడు నూతనంగా నిర్మించబడిన జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుంది. స్వర్గీయ షేక్ హైదరవల్లి కాంగ్రెస్ ఎంపీటీసీ ఆధ్వర్యంలో స్థల సేకరణ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పాఠశాల కమిటీ చైర్మన్ షేక్ పకీర అహ్మద్ సారథ్యంలో కొత్త ఉర్దూ హై స్కూల్ బిల్డింగులకు స్థల సేకరణ శంకుస్థాపన జరిగాయి. అప్పటినుంచి కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది.నేటి ప్రభుత్వం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాఠశాలకు శరవేగంగా నిర్మాణం జరిగి ప్రారంభోత్సవానికి శ్రీకారం చుడుతుంది. ప్రస్తుతం పాత బిల్డింగుల్లో నడుస్తున్న ఉర్దూ హై స్కూల్ విద్యార్థులకు గదులు చాలీచాలని తరగతి గదులు లో కాలం వెళ్లదీస్తున్నారు. నాడు అన్నదమ్ములైన షేక్ హైదర్ వల్లి,షేక్ ఫకీర్ అహ్మద్ స్వర్గస్తులయ్యారు పాఠశాలకు వారు చేసిన కృషి మరువలేనిది. కాలక్రమమైన పకీర్ అహ్మద్ సతీమణి జమీల బేగం ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలకు కమిటీ చైర్మన్గా కొనసాగుతుంది. షేక్ హైదరవల్లి అన్నదమ్ముల కుటుంబ సభ్యులు మాత్రమే ఉర్దూ పాఠశాలకు చైర్మన్లుగా కొనసాగుతుండడం కొసమెరుపు. ప్రస్తుతం పాత బస్టాండ్ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ షేక్ ఇస్మాయిల్, కో క్లస్టర్ మహబూబ్బాషా స్టేట్ మైనారిటీ కార్యదర్శి సౌకత్ అలీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల అన్ని సౌకర్యాలతో నిర్మాణం పూర్తి జరిగి శనివారం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది సుమారు కోటి 85 లక్షల 42 వేల వ్యయంతో సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణం ప్రభుత్వ స్థలంలో నిర్మాణం జరుపుకొని అన్ని సౌకర్యాలతో విద్యార్థులు కొత్త బిల్డింగ్ లోకి తరగతులు ప్రారంభమవుతాయని ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతమైన పరిసరాలు అటు పింఛ నది ఒడ్డున నిర్మాణం జరిగిన ఈ పాఠశాల అన్ని ఏరియాలకు సౌకర్యవంతంగా విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం అన్ని హంగులు దుద్దుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ సందర్భంగా షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మా సోదరులు షేక్ హైదర్ వల్లి, ఫకీర్ అహ్మద్ కృషి అమోఘమని వారు ఇప్పుడు బ్రతికుంటే పాఠశాల భవనాలు నిర్మాణం జరిగి విద్యార్థులు తరగతి గదులులో విద్యనభ్యసించడం చూసి చాలా సంతోషపడే వారిని, వారు ఈ లోకంలో లేనందున ఏ లోకంలో ఉన్న వారు ఈ పాఠశాలను చూసి ఆనందిస్తారని, వారు అప్పుడు చేసిన కృషివల్లి ఈనాడు ఈ ఉర్దూ ఉన్నత పాఠశాల భవనాలు కల నెరవేరిందని అన్నారు ఇంకా ప్రహరీ గోడ నిర్మాణం జరగాల్సింది అని త్వరలోనే ఆ నిర్మాణాలు కూడా ప్రభుత్వ సహకారంతో పూర్తి చేస్తామని అన్నారు. మా సోదరులను ఆదరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత బిజెపి కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని షేక్ ఇస్మాయిల్ అన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సమీక్ష సమావేశం.....

- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి





శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 06,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ సెక్రెటరీ డాక్టర్.జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవం అధికారుల సమీక్ష సమావేశానికి విచ్చేసినారు. ఈ కార్యక్రమము బ్రహ్మగుడి ఆవరణంలో జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ రంగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అనంతరం మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని,భక్తుల క్యూలైన్ నిర్వహణ, దర్శన వేగవంతం, ప్రసాద పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేయాలని,అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ చర్యలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలను సూచించారు.మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అదేశించారు.తదుపరి శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.వారికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్,ఆలయ కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డి,అధికారులు సాదరంగా దక్షిణ గోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. వారికి అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్ప శెట్టి,జి.గోపీనాథ్, కొమ్మనబోయిన రజిని, పి.హేమావతి,డి.లక్ష్మమ్మ, కళ్ళే సావిత్రి, డిప్యూటీ ఈవో ఎస్ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఏపిరో రవి పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకంలోని క్యూఆర్ కోడ్ ద్వారా
# భూమి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు....

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- కుర్నూతల గ్రామం, వెంకట్ రాజు గారి పల్లెలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.....



లక్కిరెడ్డిపల్లి,రాయచోటి. ఫిబ్రవరి 06, మనం న్యూస్: పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ ద్వారా భూయజమాని మరియు భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల గ్రామం వెంకట్ రాజు గారి పల్లెలో నిర్వహించబడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో నిర్వహించబడుతున్న రెవెన్యూ గ్రామ సభలలో... రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రిసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను మరియు వివాదాలను పరిష్కరించగలుగుతామన్నారు. ఈ అధునాతన సాంకేతికతతో సెంటీమీటర్ కూడా తేడా జరగకుండా రి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది తదితర అంశాలను చాలా స్పష్టంగా మరియు సులభంగా గుర్తించగలుగుతామన్నారు. రెవెన్యూ గ్రామ సభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్.. పలువురు లబ్ధిదారులతో... పట్టాదారు పాసుపుస్తకం లో సరైన వివరాలు నమోదు చేసి ఉన్నారా లేక ఏమైనా తప్పులు ఉన్నాయా, ఆధార్ నెంబరు సరిగా ఉందా వంటి పలు ప్రశ్నలను అడగగా సరైన వివరాలను చేర్చి ఉన్నారని లబ్ధిదారులు సమాధానం ఇచ్చారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వెంటనే పరిష్కరించాలని మండల తాసిల్దారును ఆదేశించారు. మండల తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ... రిసర్వే పూర్తయిన గ్రామాలలో ప్రజల కోసం నిర్వహిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ను ఏ విధంగా వినియోగించుకోవాలి అనే అంశంపై పాసుపుస్తకాలు తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులకు కూలంకషంగా వివరించారు. ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు మరియు ఇతర వివరాల్లో తప్పులుంటే వెంటనే అర్జీ పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు.

# దేశవ్యాప్తంగా సిజేరియన్ డెలివరీల పెరుగుదల

- లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి



తిరుపతి ఫిబ్రవరి 6 మనం న్యూస్ : తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి గారు నేడు పార్లమెంట్‌లో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ డెలివరీలు అధికంగా జరుగుతున్న అంశంపై కీలక ప్రశ్న లేవనెత్తారు. ఇది తల్లులు, శిశువులు, వారి కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్న ప్రజా సమస్య అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ లోక్‌సభలో సమాధానం ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో సిజేరియన్ డెలివరీలు గణనీయంగా పెరిగాయి. 2008–09 సంవత్సరంలో సుమారు 10 లక్షల సిజేరియన్ డెలివరీలు నమోదు కాగా, 2024–25 నాటికి ఈ సంఖ్య 54 లక్షలకు పైగా పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. అయితే మొత్తం ప్రసవాల సంఖ్యలో పెద్దగా మార్పు లేకపోయినా, సిజేరియన్ డెలివరీల వాటా మాత్రం వేగంగా పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని స్పష్టం చేసింది. ఈ పెరుగుదల ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎక్కువగా కనిపిస్తున్నట్లు ప్రభుత్వం అంగీకరించింది.సిజేరియన్ డెలివరీలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తల్లి వయస్సు ఎక్కువగా ఉండటం, ఒకేసారి జంట లేదా ఎక్కువ గర్భధారణలు, శిశువుకు ఇబ్బందులు ఏర్పడటం, గతంలో సిజేరియన్ జరగడం, ప్రసవం ఆలస్యం కావడం, ప్లాసెంటా సంబంధిత సమస్యలు వంటి వైద్య కారణాలతో పాటు, కొన్ని సందర్భాల్లో రోగులు లేదా వారి కుటుంబ సభ్యుల అభిరుచులు కూడా నిర్ణయంపై ప్రభావం చూపుతున్నాయని వివరించింది.అయితే ఇదే కాలంలో దేశంలో శిశు మరణాల రేటు మరియు మాతృ మరణాల రేటు గణనీయంగా తగ్గాయని ప్రభుత్వం తెలిపింది. గత రెండు దశాబ్దాల్లో తల్లి మరియు శిశు ఆరోగ్యంలో మెరుగుదల రావడం ప్రభుత్వ పథకాలు, ఆసుపత్రి ప్రసవాల పెరుగుదల ఫలితమని పేర్కొంది. అయినప్పటికీ, అవసరం లేని సిజేరియన్ డెలివరీలు తల్లి ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున, వాటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది.అనవసర సిజేరియన్ డెలివరీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సిజిహెచ్ఎస్ పరిధిలో ఉన్న ఆసుపత్రులు సాధారణ ప్రసవాలు మరియు సిజేరియన్ ప్రసవాల నిష్పత్తిని ప్రజలకు స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో లక్ష్య కార్యక్రమం ద్వారా సిజేరియన్ డెలివరీలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహిస్తున్నామని, ప్రసవ సేవలపై డేటా పర్యవేక్షణను మరింత బలోపేతం చేశామని వివరించారు. గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేందుకు నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు.తల్లి, శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు కేంద్ర ప్రభుత్వం జనని సురక్ష యోజన, జనని శిశు సురక్ష కార్యక్రమం, ప్రధాన్ మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, లక్ష్య, సుమన్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు కూడా మంత్రి వివరించారు. ఈ పథకాల ద్వారా ఉచిత ప్రసవ సేవలు, సిజేరియన్ సహా అన్ని వైద్య సేవలు, మందులు, రవాణా, నాణ్యమైన గౌరవప్రదమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి గారు మాట్లాడుతూ, ప్రసవం సహజ ప్రక్రియ అని, వైద్య అవసరం ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ జరగాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా జరుగుతున్న సిజేరియన్ డెలివరీల వల్ల ప్రజలపై ఆర్థిక భారం మరియు ఆరోగ్యపరమైన ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తడం ద్వారా ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. తల్లి, శిశువుల ఆరోగ్యం దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ప్రభుత్వ పర్యవేక్షణ, ప్రజల అవగాహన, బాధ్యతాయుత వైద్య సేవలు అత్యంత అవసరమని ఆయన అన్నారు.



## ప్రతి పాఠశాలకు కావలసిన మౌళిక వసతులు విద్యాంజలి 2.0 వెబ్ సైట్ లో అప్లోడ్ చేయండి

పాకాల, ఫిబ్రవరి 7,మనం న్యూస్:మండలంలోని ప్రతి పాఠశాల పాఠశాలకు కావలసిన మౌళిక వసతులు విద్యంజలి 2.0 వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలి చేయాలని తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌరి శంకర్ రావు అన్నారు.శుక్రవారం పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టర్ మొహమ్మద్ రఫీ అధ్యక్షతన 69 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌళిక వసతులు గురించి అప్లోడ్ చేయాలని కోరారు.మన పాఠశాల అవసరాలు ఏవైతే అప్లోడ్ చేశామో వాటిని పాఠశాల పూర్వ విద్యార్థులు ,దాతలు,విదేశాలలో స్థిర పడిన యన్. ఆర్. ఐ.లు ,స్వచ్ఛంద సంస్థలు మొదలైన వారిని గుర్తించి పాఠశాలకు ఆహ్వానించి పాఠశాలకు కావాల్సిన వసతులను సమకూర్చు కోవాలని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో దాతల దగ్గర నగదు తీసుకోకూడదని కేవలం వస్తువు రూపంలో తీసుకొని పాఠశాలను అభివృద్ధి చేసుకోవలని అన్నారు.మనం పాఠశాలకు కావలసిన సౌకర్యాలు ఆన్లైన్ చేసినప్పుడు వాటిని దాతలు,యన్.ఆర్.ఐ.లు,ఓల్డ్ స్టూడెంట్స్ చూసి వాటిని సమకూర్చే అవకాశం ఉందని చెప్పారు. కావున ఈ పనిని పాఠశాల వారు కచ్చితంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో యమ్.ఈ.ఓ.లు బాబ్జి ,లింగయ్య, ఆర్.పి.లు వెంకటాద్రి,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జిల్లా జనసేన పార్టీఅధ్యక్షుడు పసుపులేటి హరి ప్రసాదకు ఘన సన్మానం



పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 6 మనం న్యూస్: చిత్తూరు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు పసుపులేటి హరి ప్రసాదన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి శివయ్య ఘనంగా గజమాలతో శుక్రవారం సన్మానించారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నీ కాణిపాకంలో గజమాలతో ఘన స్వాగతం పలికినట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలోకాణిపాకం బోర్డు సభ్యులు కొత్తపల్లి శివప్రసాద్ జనరల్ సెక్రటరీ తులసి ప్రసాద్ ఇరాల మండల అధ్యక్షులు పురుషోత్తం జనరల్ సెక్రటరీ వాసు రాయల్ యాదమరి మండల అధ్యక్షులు కుమార్ దిల్లీ సుల్తాన్ తవణంపల్లి మండల అధ్యక్షులు శివ జనరల్ సెక్రటరీ ఉదయ్ అజిత్ పూతలపట్టు జనసేన మండల అధ్యక్షులు మనోహర్ ఐటీ కోఆర్డినేటర్ అశోక్ మండల జనరల్ సెక్రటరీ తులసి బాబు మండల ఉపాధ్యక్షులు నవీన్ బంగారుపాళ్యం మండల ఉపాధ్యక్షులు బాలు జనసేన పార్టీ సీనియర్ నాయకులు యోగరాజ్ అజిత్ ఇరాల మండల ఉపాధ్యక్షులు నీరుగట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మీ ఆధారాభిమానాలను మరువలేను టీడీపి ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్ రెడ్డి

- అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులు



చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ శ్రేణులు తన పై చూపెడుతున్న ఆధారాభిమానాలను ఎప్పటికి మరువలేనని టీడీపి చంద్రగిరి నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ వంకిరెడ్డి అశోక్ రెడ్డి అన్నారు.శుక్రవారం యర్రావారిపాలెం మండల కూరపర్తివారిపల్లె పంచాయతీకి చెందిన వంకిరెడ్డి అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలపార్టి శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వంకిరెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ నా మీద ఎంతో అభిమానంతో నాజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న తెలుగుదేశంపార్టి కుటుంబ సభ్యులకు ఎప్పటికి ఋణపడి ఉంటానని తెలిపారు. మన ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో పార్టి కోసం, ప్రజాసేవా చేయడానికి నిరంతరం ముందు ఉంటానని తెలిపారు.అనంతరం కేకును కట్ చేసి ఒకరికొకరు పంచి పెట్టుకున్నారు.

## ఎంఎస్ఎంఈ జేడీని కలిసిన డైరెక్టర్ చినబాబు



రామచంద్రపురం: ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్ ను ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ డైరెక్టర్ చినబాబు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ఎంఎస్ఎంఈ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సమావేశమయ్యారు. సిబ్బంది కొరత, ఎంఎస్ఎంఈలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు లబ్ధిదారులకు చేరేలా తీసుకోవాల్సిన చర్యలు, నారావారిపల్లెలో ప్రింటింగ్ క్లస్టర్, నారాయణవనంలో పవర్ లూమ్ క్లస్టర్లు పెంపొందించడానికి తగిన నిర్ణయాలు తీసుకోవడానికి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, గ్రామీణ, పట్టణ ఆర్థికాభివృద్ధికి ఇది కీలకంగా దోహదపడుతుందని చెప్పారు. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలో విస్తృతంగా అవగాహన, శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్లు రామూర్తి, మురళి, టిడిపి నాయకులు గుండయ్య, వరప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రతే కూటమి ప్రభుత్వం ధ్యేయం

- టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి



వెదురుకుప్పం: మనం న్యూస్ ఫిబ్రవరి 6:వెదురుకుప్పం మండలనికి 19 ట్రై సైకిల్ మంజూరు అయింది. ట్రై సైకిళ్లను ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ అండ్ విప్,ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో పురుషోత్తం ఆధ్వర్యంలో ట్రై సైకిల్ ను ప్రారంభించిన వెదురుకుప్పం టిడిపి మండల అధ్యక్షులు మోహన మురళి ఈ కార్యక్రమంలో మోహన్ మురళి మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతే కూటమి ప్రభుత్వం ధ్యేయమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి& సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో మాధవి, పంచాయతీ కార్యదర్శులు ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్,సాయికుమార్ రెడ్డి,నాయకులు ఏఎంసి రెడ్డి విజయనరసింహారెడ్డి రాంబాబు రెడ్డి,మారేపల్లి మురళి,ప్రశాంత్ భూపతి వాసు,రాము, భరత్, గ్రీన్ అంబాసిడర్స్ తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన కోళ్లు.. కొక్కర వ్యాధితో కోళ్లు మృతి



మనం న్యూస్ సదుం ఫిబ్రవరి 6: అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని పలు నాటు కోళ్ల ఫారాల్లో వేల సంఖ్యలో నాటు కోళ్లు కొక్కర వ్యాధితో మృతి చెందినట్లు తహసీల్దార్ ప్రమీల శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. అంతే కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకే రోజు మండలంలోని అమ్మగారి పల్లి, కంభంవారి పల్లి, పుట్టావారిపల్లి వద్దనున్న కోళ్ల ఫారాల్లో వేలాది కోళ్లు మృతి చెందినట్లు ఆమె తెలిపారు. ఆరోగ్య పరంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు .

## నేడు సర్వసభ సమావేశం

మనం న్యూస్ సదుం ఫిబ్రవరి 6 :అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాధా రాణి శుక్రవారం స్థానిక విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇంతవరకు జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులపై పూర్తి నివేదికలలతో మండల స్థాయి అధికారులు అందరూ సర్వసభ సమావేశానికి హాజరై పూర్తి సమాచారాన్ని అందించాలని ఆమె కోరారు. సర్పంచులు అందరికీ ఐదు సంవత్సరాలు పదవికాలం పూర్తి కావడంతో ఇదే చివరి సమావేశం కావడంతో అందరూ హాజరు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజా తదితరులు ఉన్నారు.

## జీడి నెల్లూరు ఇన్స్పెక్టర్ గా.. ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



జీడి నెల్లూరు (M) అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బొద్దు ప్రసాద్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి వారి ఆదేశాలతో గంగవరం ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ జీడి నెల్లూరు పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ధైర్య స్పర్శ కార్యక్రమంతో పాటు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

## ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ మీదలక్ష కుంకుమార్చనకు విశేష స్పందన



ముగిసిన కుంకుమార్చన. చౌడేపల్లి ఫిబ్రవరి 6 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో మూడు రోజులపాటు జరుగుతున్న లక్ష కుంకుమార్చన శుక్రవారంతో ముగిసింది శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది మూడు రోజులకు గాను దాదాపు 500 మంది దంపతులు కుంకుమార్చన లో పాల్గొన్నట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు కుంకుమార్చన లో పాల్గొన్న దంపతులకు వివిధ రకాల వస్తువులు అందిస్తున్నట్లు ఆయన వివరించారు అమ్మవారి సేవలో పాల్గొని కరుణకు పాత్రులు అయ్యారని ఆయన ఈ సందర్భంగా అన్నారు లక్ష కుంకుమార్చన మూడురోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన ఆలయ అధికార సిబ్బంది భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు

## రూ.35 లక్షల ఎర్రచందనం స్వాధీనం

▪ ఒక మద్దాయి అరెస్ట్



చిన్న గొట్టిగల్లు ఫిబ్రవరి 6 మనం న్యూస్: తిరుపతి జిల్లా అటవీ క్షేత్ర అధికారి సాయిబాబా కు అందిన రహస్య సమాచారం మేరకు అప్రమత్తమైన భాకరాపేట చామల రేంజ్ అటవీ అధికారి వెంకటరమణ తన సిబ్బందితో దాడులను నిర్వహించి రూ.35 లక్షల విలువ గల ఎర్రచందనం ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటరమణ స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్ర వారి పాలెం మండలం ఉస్తికాయల పెంట బిట్ పరిధిలో ప్రసాద్ నగర్ వద్ద కాపు కాచి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 763 కేజీల బరువు గల ఎర్రచందనంతో ప్రయాణిస్తున్న అశోక్ లైలాండ్ దస్త్ వాహనంను వెంబడించి పారిపోవడానికి ప్రయత్నించిన డ్రైవర్ను అదుపులోనికి తీసుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనంతో సహా ఎర్ర చందనం విలువ 35 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. ఈ దాడులలో ఎఫ్ ఎస్ ఓ. మునస్వామి నాయక్, ఎఫ్ బి ఓ లు సదాశివయ్య లక్ష్మి ప్రసాద్ రాజేష్ కుమార్, ప్రదీప్ చంద్ నిఖిల్,డ్రైవర్,ప్రొటెక్షన్, వాచర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆమెని గుంట పంచాయితీబూరగపల్లి లో ఘనంగా గంగ జాతర.



చౌడేపల్లి ఫిబ్రవరి 6 మనం న్యూస్: మండలంలోని ఆమీని గుంట పంచాయతీ బూరగపల్లిలో గంగ జాతరను ఘనంగా నిర్వహించారు రెండు రోజులపాటు నిర్వహించే ఈ జాతరలో తొలి రోజున పశువులను అందంగా అలంకరించి పండగ చేస్తారు అనంతరం గంగ జాతరను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు ఊరంతా చలువ పందిళ్లు వేసి గ్రామ దేవతలను ఆరాధించారు ముఖ్యంగా మహిళలు ఇంటి నుంచి పిండి దీపాలు తెచ్చి గ్రామ నడిబొడ్డున ఉన్న గంగమ్మకు పొంగళ్ళు పెట్టి విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో నలుదిక్కులో ఉన్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసారు



## మాజీ ఎంపీటీసీ కరీంనగర్ లో భారీ ర్యాలీ

▪ అర్ధగిరి చైర్మన్ రఘుపతి ప్రమాణస్వీకారం

తవణంపల్లి బంగారుపాలెం ఫిబ్రవరి 6 మనం న్యూస్. తవణంపల్లి మండలంలోని అరగొండ గ్రామపంచాయతీ చెందిన పై మొగం గ్రామంలో నివాసం ఉన్న అర్ధగిరి చైర్మన్ పదవి బాధితులు చేపట్టి ప్రమాణ స్వీకారం చేస్తున్న రఘుపతి. అరగొండ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ జి. కరీం గారి నాయకత్వంలో, అర్ధగిరి ఆలయ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేస్తున్నమా ఆత్మీయ సోదరుడు రఘుపతి ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకునిపైమఘం–2, అరగొండ, గాజులపల్లి మరియు ముస్లిం మైనారిటీ సోదరులు పైమఘం రచ్చ దగ్గర నుండి పాత బస్టాండ్ వద్ద శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వరకు కాలిన డకన ర్యాలీగా విచ్చేసి,రఘుపతి గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరగొండ సర్పంచ్ మల్లు దొరై, గ్రామ పెద్దలు, వార్డ్ మెంబర్లు,పైమఘం గ్రామస్తులు, యువత, ముస్లిం సోదరులు, గాజులపల్లి గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## వైయస్ షర్మిల రెడ్డి సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన శ్రీకాళహస్తి కాంగ్రెస్ నేతలు.



శ్రీకాళహస్తి, పిబ్రవరి 06,మనం న్యూస్.పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉపాధి హామీ సంరక్షణ యాత్ర లో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో కోటపోలూరు గ్రామం వద్ద సభను ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి కాంగ్రెస్ నేతలు ఈ సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తమటం వెంకట నరసింహులు, జనతా శ్రీనివాసులు, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త మామందూరు వెంకటాచలపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, జానకి రామయ్య, చంద్రశేఖర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి అసెంబ్లీలో చర్చించండి





తిరుపతి, ఫిబ్రవరి 6,మనం న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో చర్చించాలని తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుకి యుటిఎఫ్ తిరుపతి జిల్లా నాయకత్వం ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఇందులో ప్రధాన సమస్యలుగా పిఆర్సి కమిషన్ నియమించాలని, 29 శాతం అయ్యారు ప్రకటించాలని, పెండింగ్ డిఏలు విడుదల చేయాలని, ఉద్యోగుల పెన్షన్ల బగాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని మేము 57 ప్రకారం 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు మెడికల్ బిల్లుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఈ విషయాలను ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ముఖ్యమంత్రితో ఉప ముఖ్యమంత్రి తో చర్చించి తమ వైపు నుండి ప్రాతినిధ్యం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి ,గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శిలు పద్మజ, c సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మోహన్, డివిజనల్ కోఆర్డినేటర్ హస్తి మురళి కృష్ణంరాజు, నాయకులు ఖాదర్ బాషా, హేమాద్రి బాబు,ప్రభు కుమార్ , వరలక్ష్మి , మురళి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## బాధితురాలి కుటుంబానికి అండ

▪ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

బాధితురాలి కుటుంబానికి అండగా ఉండి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. మెడికో దీపిక మృతి చెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ శుక్రవారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియా ప్రతినిధులతో చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మెడికో దీపిక మృతి చెందడం చాలా దురదృష్టకరమని, ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులకు మహిళా కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. బాధితురాలు గత మూడేళ్లుగా ఇక్కడే చదువుతోందని, ఆమె ప్రవర్తనలో ఏవైనా మార్పులు వచ్చాయా లేదా ఏదైనా ఒత్తిడి ఉందా అనే కోణంలో తోటి విద్యార్థులు, సహచర డాక్టర్లతో చైర్పర్సన్ వ్యక్తిగతంగా మాట్లాడారు. దీపిక చాలా ప్రతిభావంతురాలని, ఆమె ప్రవర్తనలో ఎలాంటి అసాధారణ మార్పులు లేవని విద్యార్థులు తెలిపారన్నారు. మృతదేహంపై ఉన్న 'పంక్చర్ మార్క్స' (సూది గుర్తులు) దేనివల్ల వచ్చాయనేది తేలాల్సి ఉందని చైర్పర్సన్ పేర్కొన్నారు. నమూనాలను బయాప్సీ, ఎఫ్ఎస్ఎల్ పరీక్షల కోసం పంపామని, ఈ నివేదికలు రావడానికి రెండు నుండి మూడు వారాల సమయం పడుతుందని అధికారులు వివరించారన్నారు. ఆహారం వల్ల విషప్రయోగం జరిగి ఉండవచ్చనే అనుమానాలను ఆమె తోసిపుచ్చారు. దీపికతో కలిసి భోజనం చేసిన మరో జూనియర్ డాక్టర్ ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు. ఫోరెన్సిక్ రిపోర్టులు వచ్చిన తర్వాతే ఇది ఆత్మహత్యా లేక ఇతర కారణాలా అనేది స్పష్టమవుతుందన్నారు. బాధితురాలి కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని చైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. చైర్ పర్సన్ విజిట్ లో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ ఆలపాటి ఏడుకొండలరావు, ఆర్ఎంవోలు ఉన్నారు.



## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే.....

▪ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్....

సంబేపల్లి ఫిబ్రవరి 06, మనం న్యూస్:శుక్రవారం ఉదయం సర్వేపల్లి మండలం లోని వండాడి గ్రామపంచాయతీలోని తూర్పు పల్లె లో నిర్వహించబడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (UFS) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా.... గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ తదితర వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారో జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2025 నుండి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మొత్తం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక, విద్య, ఉద్యోగ, వివరాలను ప్రత్యేక ఆప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ సమాచారం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతోపాటు యువతకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

## వరసిద్ధివినాయక స్వామి 19 వ వార్షికోత్సవ వేడుకలలో నిస్సార్ అహమ్మద్



మదనపల్లె, ఫిబ్రవరి 6,మనం న్యూస్: శుభకార్యమైనా, పూజైనా విఘ్నాలు కలగకుండా ఉండటానికి "ప్రథమ పూజ్యుడు" (తొలి పూజలు అందుకునే దేవుడు) వినాయకుడి దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె టౌన్ రామిరెడ్డి లేఅవుట్ నందు వెలసిన వరసిద్ధివినాయక స్వామి 19 వ వార్షికోత్సవ వేడుకలలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు వరసిద్ధివినాయక స్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామి వారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ, స్థానిక ప్రజలు నిస్సార్ అహమ్మద్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొని, వేదపండితుల ఆశీర్వాదాలు పొందారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దుశ్శాలువతో సన్మానించి పూలమాలలు వేసి తీర్థప్రసాదాలు అందజేసినారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ శివుడు, పార్వతుల అనుగ్రహంతో అగ్రపూజ అర్హత పొందిన వినాయకుడు జ్ఞానం, అదృష్టం, శ్రేయస్సులకు అధిపతిగా పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు. ఆటంకాలను తొలగించే "విఘ్నేశ్వరుడు"గా వినాయకుడిని కొలుస్తారని, అన్ని శుభాలు కలిగించే వరసిద్ధివినాయక స్వామి దర్శనం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు కౌన్సిలర్ శివయ్య, మధు, శ్రీకాంత్, శంకరానంద స్వామి , చరణ్, సోమశేఖర్, సురేష్, సాయిప్రతాప్, పోలిష్ కృష్ణ, లోకేష్, అల్లురెడ్డి, రాయల్ రమేష్, కె. రమేష్, శంకర్ నాయక్, మల్లికార్జున రెడ్డి, జబివుల్లా, సమద్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## దేవిరెడ్డిగారిపల్లి అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్



మదనపల్లె, ఫిబ్రవరి 6,మనం న్యూస్: శుక్రవారం పవిత్రతకు, ముస్లింల మత ప్రార్థనలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన వుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. పండుగ రోజు ఏ విధంగా ప్రార్థనలకు హాజరవుతారో అదేవిధంగా శుక్రవారం మత ప్రార్థనలు చేయడం ప్రతి ముస్లిం విధానమని మదనపల్లె మండలం కొండమర్రిపల్లి దేవిరెడ్డిగారిపల్లి అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా మదనపల్లె వైయాస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు మదనపల్లె నియోజకవర్గం మదనపల్లె మండలం కొండమర్రిపల్లి దేవిరెడ్డిగారిపల్లి అమీర్ యూసఫ్ ఇ మసీదులో ప్రత్యేక ప్రార్థనలకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పవిత్ర శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్థానిక వైసిపి నాయకులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు సయ్యద్ బాషా, సయ్యద్ హమీద్, నూర్ అహమ్మద్, ఖాదర్ అలీ, అయూబ్, రఫీ, మస్తాన్, అనీస్, ఆరీఫ్, జాకీర్ నవాజ్, నూర్ మొహిద్దీన్, ఫక్రుద్దీన్, యూనస్, ఖాదర్ బాషా, జైనుద్దీన్, సత్తార్ బేగ్, నసీర్, ఖిజార్ ఖాన్, ఫయాజ్, యాసీన్, జబివుల్లా, ఇలియాస్, షానవాజ్, హబీబ్ పాల్గొన్నారు.